# విలేకరులు కావలెను

ప్రజాజ్యోతి దినపత్రికలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పత్రిక రంగంలో అనుభవంతో పాటు, వ్యాసరచనలు రాయగల విలేకరులు కావలెను, అనుభవంగలవారితో పాటు కొత్తగా పత్రిక రంగంలోకి రావాలని అనుకునే వారికి అవకాశం ఇవ్వబడును.

| ఎడిటర్ | ప్రజాజ్యోతి దినపత్రిక | కరీంనగర్ ఇంచార్జ్ |
|---|---|---|
| శ్రీనివాస్ రెడ్డి | (సీఈఓ):యం బిక్షారెడ్డి | సి హెచ్. మహేందర్, |
| 9440231967 | 7989694528, | 9032777049 |

పైనా తెలిపిన నెంబర్లను సంప్రదించగలరు



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

సోమవారం 17-6-2024 పేజీలు : 4


## నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు

- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సంపూర్ణ అండదండలు
- బాధిత కుటుంబానికి రైస్ మిల్ ద్వారా ఐదున్నర లక్షలు, - రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరో రెండున్నర లక్షల నష్ట పరిహారం
- చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ లో ఉద్యోగం కల్పన - మంత్రులు శ్రీధర్ బాబు, దనసరి అనసూయ సీతక్క

4



## కరీంనగర్ బస్టాండ్‌లో కార్మికురాలు ప్రసవం




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కరీంనగర్ బస్టాండ్ వరంగల్ పాయింట్ వద్ద సుల్తానాబాద్ ఇటుక బట్టీలలో పని చేస్తున్న కార్మికురాలు కుమారి (26 )ఆదివారం పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. సుల్తానాబాద్ ఇటుక బట్టిలో గత కొంతకాలంగా భార్యాభర్తలు పనిచేస్తున్నరు. ఇటీవల వారి స్వగ్రామమైన ఒరిస్సా వెళ్లేందుకు కరీంనగర్ బస్టాండ్ కు చేరుకున్నారు వరంగల్ బస్ స్టాప్ వద్ద బస్సు ఎక్కే క్రమంలో మహిళకు తీవ్రమైన నొప్పుల్లు రావడంతో అక్కడే వున్న ఆర్టీసీ మహిళా సిబ్బంది ఆమెకు పురిటి నొప్పులు వస్తున్నాయని గుర్తించి వెంటనే ఆర్టీసీ అధికారులకు విషయం తెలుపారు. ఈ క్రమంలోనే ఆ మహిళకు నొప్పులు ఎక్కువ కావడంతో ఆర్టీసీలో పనిచేస్తున్న మహిళ సిబ్బంది ఆమహిళకు పురుడు పోశారు. ఆ మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది ఆర్టీసీ సిబ్బంది 108కు ఫోన్ చేశారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే తల్లి బిడ్డలను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన

# బిజగిరి షరీఫ్ దర్గా

- నేటి నుండి 3రోజులు ఉర్సు ఉత్సవాలు
- సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గా ..
- మత సామరస్యానికి ప్రతీక..
- వేలాదిగా తరలిరానున్న హాజ్రత్ సయ్యద్ ఇంకుషావళి భక్తులు..
- భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన దర్గా కమిటీ






**జమ్మికుంట, జూన్16( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహు అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి... వందల ఏళ్ళ నుండి కులమతాలకతీతంగా సర్వమతాలకు వేదికగా కుల, మత, వర్గ, సామాజిక వైషమ్యాలకు అతీతంగా జరిగే ఉర్సు ఉత్సవాలకు వేదికగా నిలుస్తుంది. బిజిగిర్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు బక్రీద్ పండుగ తేది: 17జూన్ 2024 నుండి 19జూన్2024 వరకు 3రోజులు కొనసాగే ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గాను దర్శించుకుంటారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరికలు నెరవేరాలని వేడుకుంటారు. వివిధ జిల్లాల నుండే కాక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు ఉర్సు ఉత్సవాలకు హాజరవుతారు..

**దర్గా ప్రాశస్త్యం :**

తెలంగాణాలోనే అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరిషరీఫ్ దర్గాను 11వ శతాబ్దంలో నిర్మించినారు. సుమారు 864 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి రహ్మతుల్లాహుఆలైతో పాటు ఆయన సోదరుడైన హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలీ వీరి కుమారులైన హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావళి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్లు దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయత ఆహ్లాదకరమైన వాతావరణానికి అనుసంధానమై చారిత్రక ఆధ్యాత్మిక ప్రాశస్త్యం గల ఈ దర్గా ఉంది. ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్ లోనీ సూక్తులను ప్రజలకు తెలియజేస్తు మధ్యయుగాల కాలంలో అరబ్బు దేశం నుండి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మానవత్వమే మతం అని విశ్వమానవ సమాసత్వాన్ని చాటుతు బిజిగిర్ షరీఫ్ చేరుకొని దర్గాను నిర్మించుకున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి తన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో ప్రజలు సుఖ శాంతులలో జీవనం గడుపగలినారు. హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జిల్ హజ్ మాసంలో 17జూన్2024 నుండి మూడు రోజులపాటు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి. నిష్టలతో వేడుకునే భక్తుల కోరికలను హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి తీరుస్తారని ప్రసిద్ధి.

**-ఉర్సు ఉత్సవాలు:**

ఉర్సు ఉత్సవాల సందర్భంగా 17వతేది సోమవారం బక్రీద్ పండుగ రోజున సాయంత్రం గుసల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా ముతావళి మహ్మద్. అక్బర్ అలీ దర్గా కమిటి అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో జరిగే చాదర్ గుల్ కార్యక్రమంలో దర్గా ముజావర్లు హైద్రబాద్ నుండి తెచ్చిన చాదర్లు సోమవారం తేది 17-06-2024 సాయంత్రం ప్రత్యేకంగా దర్గాలోని సమాధులకు ఆలంకరించనున్నారు. సోమవారం రాత్రి కొత్తగూడెం వాస్తవ్యులైన కీ.శే.గాజి గోవర్ధన్ మిత్రబృందం...

# నిరుపమాన త్యాగానికి నిదర్శనం..నేడు బక్రీద్ పండుగ

## గ్రామ గ్రామన ఈ దుల్- జుహా వేడుకలు



**జమ్మికుంట, జూన్16(ప్రజాజ్యోతి):**
ముస్లీంలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగలలో ఈదుల్ జుహాకు ప్రత్యేక స్థానం ఉంది. ఇస్లామీయా చరిత ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదవ రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు...ముస్లింల మూల స్థంబాలలో మొదటిది కల్మా (విశ్వాసం),నమాజ్, రోజా (ఉవాస దీక్షలు), జకాత్, ఐదవది హాజ్ ఉన్నాయి. హజ్ అనగా పవిత్ర యాత్ర అని అర్థం? హజ్ అనే ఆరాధనలో ప్రజలు తన జీవిత కాలంలో కాబా గృహాన్ని ఒక్కసారైనా దర్శించుకునే సంకల్పంతో ఉంటారు. ఇది తన జీవిత కాలంలో తప్పని సరిగా ఒక్కసారిగా దర్శించుకోవాలి. మానవాళికి మార్గదర్శకం1 వహించడానికి దైవం తరుపున ప్రభవించిన ప్రవక్తల్లో హ్రజత్ ఇబ్రహీం అలైహిస్సలాం ఒకరు గ్రంథజనులకు ఆయన మూల పురుషుడు.... నేడు ఇరాక్ గా పిలువబడుతున్న దేశంలో ఐదు వేల సంవత్సరాలకు పూర్వం హ్రజత్ ఇబ్రహీం ప్రవక్త జన్మించారు. ఆయన అన్ని వేళలా దైవం వైపునకు మరలేవారు. ఏకేశ్వర వాదం నచ్చని ఆయన జాతి ప్రజలు ఆయన వైపు కక్ష కట్టారు. ప్రారంభంలో ఆయనను భగభగ మండే అగ్నిలో పడదోశారు. చివరకు ఆ దేశం నుంచి బహిష్కరించారు. అనంతరం ఆయన ధర్మ ప్రచారం చేసుకుంటూ దేశాటన చేసేవారు..వయస్సు మీద పడుతున్న కొద్ది సంతానం లేని బెంగ ఆయన్ను వేదించింది. నిజ ధర్మాన్ని విశ్వ వాప్తం చేసేందుకు తనకు సంతానాన్ని ఒసంగమని ఆయన అల్లాహ్ కు ప్రార్థించేవారు. 86 సంవత్సరాల పండు ముదుసలి వయస్సులో హ్రజత్ ఇబ్రహీంకు దైవం వారసున్ని ప్రసాదించాడు. పుత్రుడిని పొంది అనందడోలికల్లో తేలియాడుతున్న ఇబ్రహీం త్యాగశీలతను విశ్వప్రభువు పరీక్షించదలిచాడు. దైవ ప్రసన్నత కోసం తనయున్ని ఎడారిలో వదిలి వెయ్యమని దైవాజ్ఞ అవుతుంది. దైవ ప్రసన్నతే ముఖ్యంగా భావించిన హ్రజత్ ఇబ్రహీం తన భార్య బీబీ హాజరా, కొడుకు హ్రజత్ ఇస్మాయిల్ ను ఎడారి ప్రాంతంలో వదిలి వేస్తారు. వారికి సమకూర్చిన అన్నపానీయాలు అయిపోగా తల్లి, బిడ్డ ఆకలితో అలమటించసాగారు. ఆ నిర్జన ప్రదేశంలో తనునెవరైనా ఆదుకుంటారేమోనని ఆదుర్దాతో బిబీ హాజరా ఆ ప్రాంతమంతా కలిదిరుగుతోంది. అక్కడే ఉన్న "సఫా" "మర్వా" కొండలపైకి ఎక్కిదిగుతూ గుక్కెడు నీళ్ళయినా దొరికితే బాగుండునని అలమటించేది. అప్పుడు దైవానుగ్రహం మేరకు అక్కడ హ్రజత్ ఇస్మాయిల్ కాలిమడమల వద్ద ఒక నీటి ఊట చిమ్ముతుంది. ఆ నిర్జలమైన ఎడారిలోనే నీటి చెలిమెను సృష్టించారు. ఇప్పటికి హాజ్ యాత్రలో ముస్లీంలు పవిత్ర జలంగా సేవించే ఆ నీటి చెలిమె పేరే ఝుమ్ ..ఝుమ్. అదే ఊట ఒక సెలయేరుగా మారి నేటికి స్థిరంగా ఉంది. హజ్ యాత్రకు వెళ్లే లక్షలాది మంది ఆ పవిత్ర జలాన్ని సేవించడమే కాక తమ దేశాలకు తీసుకు వెళ్తారు. తరువాత కొంత కాలానికి హ్రజత్ ఇబ్రహీం తన భార్య బిడ్డలను కలుస్తారు. హ్రజత్ ఇబ్రహీం మరోమారు విషమ పరీక్షను ఎదుర్కోవల్సి వస్తుంది. తన ముద్దుల తనయున్ని దైవ ప్రసన్నత కోసం బలిస్తున్నట్లు ఇబ్రహీం కలగంటారు. తన స్వప్నాన్ని నిజం చేయదలిచి తనయుడు హజరత్ ఇస్మాయిల్ కు వివరిస్తారు. తండ్రికి తగ్గ ఆ తనయుడు తన ఆత్మార్పణలోనే దైవ ప్రసన్నత ఇమిడి ఉంటే తాను సర్వదా సంస్థిదుడని, అజ్ఞాపించిన ఆ అల్లాహ్ నే నాకు సహనం వహించే సద్బుద్ధిని ప్రసాదిస్తాడని సమాధానమిచ్చాడు. ఇస్మాయిల్ నోట ఈ మాట విన్న ఆ తండ్రికి కళ్ళ వెంట ఆనంద భాష్పాలు జలజలారాలాయి. కేవలం కలలో కనిపించిన సంకేత దృశ్యాన్ని దైవాజ్ఞగా భావించి,ఓ తండ్రి కన్న కొడుకును దైవ మార్గంలో అర్పించడానికి సిద్ధపడటం, అదేవిధంగా కన్నతండ్రి కలను సాకారం చేయడానికి ఓ కొడుకు ప్రాణ త్యాగానికి సంసిద్ధుడవడం మానవజాతి చరిత్రలోనే ఓ అపూర్వమైన, అద్భుతమైన పరిణామం. తండ్రి కొడుకుల ఈ చర్యకు దేవుడు ఎంతగానో సంతోషించాడు. హాజ్రత్ ఇబ్రహిం కళ్ళకు గంతలు కట్టుకొని దైవ మార్గంలో కొడుకును జిబాహ్ చేయడానికి సిద్ధపడుతారు. అప్పుడు దైవవాణి వినిపిస్తోంది.ఓ ఇబ్రహీం నీవు నీ కలను నిజం చేసి చూపించావు. దైవ సందేశం విన్న ఇబ్రహీం కళ్ళగంతలు తీసి చూస్తారు. తన కుమారుడికి బదులు గోర్రె పోతు జిబాహ్ చేయబడి ఉండటం తన కుమారుడు హ్రజత్ ఇస్మాయిల్ తేజంతో వెలిగిపోవడం చూసి ఆనందపడతాడు. నర్వమానవాళికి ఆయనను నాయకుడిగా చేస్తారు. హ్రజత్ ఇబ్రహిం చేసిన మహెూన్నత సాంప్రదాయాన్ని కొనసాగింపుగా నేటికి ముస్లింలు తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వరిస్తుంటారు. అదే ఖుర్బానీ ఖుర్బానీ చేసిన జంతువు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం బందుమిత్రులకు పంచాలీ, ఒక భాగం నిరుపేదలకు, మిగిలిన భాగం ఇంటి కోసం వాడుకోవాలి. ఇబ్రహీం ఆరాధన కోసం నిలబడిన ప్రదేశాన్ని శాశ్వత సమాజు స్థలంగా చేసుకోమని ప్రపంచ మానవాళికి అల్లాహ్ ఆదేశించాడు. సృష్టికర్త ఆజ్ఞ మేరకు ఆయన మార్గంలో ఆద్వితీయమైన త్యాగానికి సిద్ధపడిన పరివారం త్యాగనిరితి ఈ పర్వదినానికి నేపథ్యం. ప్రాణం కన్నా మిన్నగా ప్రేమించిన కన్న బిడ్డను దైవ మార్గంలో త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ తల్లి బీబీ హాజరా,తండ్రి హ్రజత్ ఇబ్రహిం తనను తాను దైవ ప్రసన్నత కోసం సమర్పించుకునేందుకు సిద్ధపడిన తనయుడు హ్రజత్ ఇస్మాయిల్ ల ఆద్వితీయ బలిదానం ఈ పండుగలోని ప్రెస విశ్వాసాలకు అనుగుణంగా దైవ పరీక్షలకు ఎదురు నిలిచి హ్రజత్ ఇబ్రహీం చెరగని ముద్ర వేసుకొని ముస్లీం సోదరుల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నా మహెూన్నత వ్యక్తిగా ఎదిగారు.

**పవిత్ర హజ్ మాత్ర మక్కాలో :**
ఇస్లామిక్ సంవత్సరాది ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదవ రోజున జరిగే బక్రీద్ పండుగనాడు విశ్వాసులందరి హృదయాలు ఇబ్రహీం త్యాగనిరీతిని తల్చుకుంటూ పులకించిపోతాయి. ఇదే రోజున పవిత్ర మక్కా నగరంలో హజ్ ఆరాధనోత్సవం జరుగుతుంది. మక్కాను సందర్శించే స్థోమత లేని వాళ్ళు తాము ఉన్న చోటనే ప్రత్యేక నమాజులు చేస్తారు. ఖుర్బానీ ఇచ్చి అల్లా విశ్వాసానికి పాత్రులు అవుతారు. ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని లక్షలాది మంది హజ్ కు వెళ్లి కాబాను దర్శించుకుంటారు..

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన...

(మొదటిపేజీ తరువాయి)
సుమారు మూడువేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం రాత్రి ముఖ్యఘట్టమైన సంథల్ షరీష్ (గ్రంథలేవనం) ను మొగుళ్ళపల్లి తో పాటు పెద్ద బిజిగిర్ షరీఫ్ గ్రామాల నుండి ఉత్సాహపూరిత వాతావరణంలో భక్తుల మేళతాళాల మధ్య సంథల్ ను ఉరేగింపుగా దర్గాకు తీసుకొవచ్చి భక్తిశ్రద్ధలతో సమాధులకు అలరింపజేస్తారు. ఉర్సు సందర్భంగా మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను అలపిస్తూ ఖవ్వాలి సమ్మేళనాలు జరుపుతారు. ఈ ఖవ్వాలి. కార్యక్రమంలో మహరాష్ట్రలోని లాతుర్ కు చెందిన ప్రముఖ ఖవ్వాలి పార్టీ నాందేడ్ కు చెందిన మహ్మద్ సలీమ్ పాషా బృందం ఖవ్వాలిలు అలపించనున్నారు...

**భక్తుల నమ్మకం :**
ప్రజల భక్తి విశ్వాసాలకు చారిత్రాక చిహ్నంగా నిలిచిన ఈ దర్గా పై భక్తులకు ఎనలేని విశ్వాసం ఉంది. దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాలకు హిందు, ముస్లిం, సిక్కు తదితర అన్ని మతాల భక్తులు హాజరవుతుంటారు. దర్గాషరీఫ్ మన దేశంలోని మత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోంది. అనేక రుగ్మతలు దీర్ఘకాలిక రోగాలు, మానసిక రోగాలు నయం కావాలని ఇక్కడ వేడుకుంటారు. ఆరోగ్యం కుదటపడిన తర్వాత "కందుర్లు" పేరిట తమ మొక్కులు తీర్చుకొంటారు. కొత్తగూడెంకు చెందిన భక్తుడు కి.శే.గాజి గోవర్ధన్ మిత్రబృందం వారు గత 17 సంవత్సరాల నుండి ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదానం చేస్తున్నారు.

**ఉర్సు ఉత్సవాలకు హాజరుకానున్న ప్రజాప్రతినిధులు:**
దర్గా ఉర్సు ఉత్సవాల కార్యక్రమానికి తేదీ 18-06 -2024 మంగళవారం రోజున ఉదయం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి,కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ -గణపతి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్, జమ్మికుంట తహసిల్దార్ విజయ ,జమ్మికుంట మండల జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట మండల ఎంపీపీ దొడ్డే మమతా - ప్రసాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళపల్లి రాజేశ్వరరావు, బిజిగిర్ షరీఫ్ గ్రామ కార్యదర్శి రాజేందర్, బిజిగిర్ షరీఫ్ గ్రామ ఎంపీటీసీ రాచపల్లి రాజయ్య తదితరులు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి ఉత్సవాలలో పాల్గొనున్నారు..ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు హుజురాబాద్ ఏసిపి శ్రీ శ్రీనివాస్ జి గారు, జమ్మికుంట సిఐ శ్రీ వరంగంటి రవి గారు, పోలీస్ బందోబస్త నిర్వహించనున్నారు...

**ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు:**
దర్గా ఉర్సు ఉత్సవాలు జరుపుటకు దర్గా ముతవల్లి కమిటీ దర్గాను, మినార్లు, చారిత్రాత్మక కట్టడాలకు రంగులు వేయించారు.దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు త్రాగునీరు, వైద్యం, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సౌకర్యం, జనరేటర్,వసతి, బస్సు సౌకర్యం విస్తృతంగా ఏర్పాట్లను చేస్తున్నట్టు దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా ముతవల్లి కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షా హుస్సేన్ సభ్యులు అహ్మద్,లతీఫ్ హుస్సేన్, ఆజమ్,జలీల్,తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ శ్రీ బాల భక్త ఆంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:కరీంనగర్ పట్టణం విద్యానగర్ నవీన కుర్మ వాడలో గల శ్రీ బాల భక్త ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. దేవాలయాల ఆవరణ లో కమిటీ సభ్యుల ముఖ్య సమావేశంలో ఇట్టి కార్యవర్గం ఏర్పాటయింది. దేవాలయ కమిటీ అధ్యక్షులుగా ఏల్కపల్లి బీరయ్య, ప్రధాన కార్యదర్శిగా దానే అశోక్, కోశాధికారిగా సాయిల్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సంద మహేష్ ల నియామకం జరిగింది. దేవాలయ అభివృద్ధి కోసం తగిన కృషి చేస్తామని నూతన కమిటీ బాధ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

## ఈటల రాజేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పోతరవేణ క్రాంతి

**ముత్తారం జూన్ ,16 (ప్రజా జ్యోతి)**ఈటెల రాజేందర్ కి అభినందనలు తెలియజేసిన పోతరవేని క్రాంతి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి నుండి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా భారీ విజయం సాధించిన సందర్భంగా ఈటెల రాజేందర్ ని శనివారం రోజు హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా డైరక్టర్ మంథని అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్.



## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**మల్లాపూర్ జూన్ 16, ప్రజాజ్యోతి:**



ఆర్థిక సమస్యల కారణంగా మద్యం తాగడానికి బానిసగా మారి జీవితంపై విరక్తితో ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వేంపల్లి లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన చందనగిరి శ్రీనివాస్(45) ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ మద్యానికి బానిసగా మారి జీవితం మీద విరక్తి చెంది శనివారం అర్ధరాత్రి ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు కి చీరతో ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుని భార్య చందనగిరి సంధ్యారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్లాపూర్ ఎస్ఐ పబ్బా కిరణ్ కుమార్ తెలిపారు.

## ప్రతి జిల్లాలో టీజీఓ సంఘ భవనాలకు కృషి చేయాలి

**రామగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి) :**



ప్రతి జిల్లాలో టీజీఓ సంఘ భవనాలకు కృషి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ కోరారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన టిజిఓ సంఘం ఈసీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రావు, సత్యనారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా తూము రవీందర్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో టీజీఓ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమి కేటాయించేలా ప్రభుత్వ పెద్దల నుండి జిల్లా కలెక్టర్స్ కు ఆదేశాలు అందేలా కృషి చేయాలని, ప్రతి జిల్లాలో పూర్తి స్థాయిలో సభ్యత్వ నమోదు చేసి సంఘపటిష్ట కు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల, అధికారుల సమస్యలు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి పరిష్కారానికి తోడ్పాటునదించి, ఉద్యోగుల ఎన్నికలు, సాధారణ బదిలీలు పారదర్శకంగా జరిగిలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు , జనరల్ సెక్రటరీ సత్యనారాయణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు .

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**జమ్మికుంట, జూన్16( ప్రజాజ్యోతి):**




హుజురాబాద్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 7 సేవా కార్యక్రమాలలో భాగంగా గాయత్రీ టిఫిన్ సెంటర్ ఎదుట డాన్ టు డాస్క్ సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. వాసవి క్లబ్ సభ్యులు వాసవి మాత చిత్రపటం కి జ్యోతి ప్రజ్వలన చేసి వాసవి మాత గీతాన్ని ఆలపించారు.. సేవా కార్యక్రమంలో భాగంగా 5మందికి బ్లైండ్ స్టిక్స్, 40 మంది విద్యార్థులకు బుక్కు పెన్స్, వాసవి క్లబ్ లో పదిమందికి నూతన సభ్యత్వాన్ని చేర్పించారు..ఒక పేద వ్యక్తికి తోపుడు బండి, ట్రాఫిక్ సిబ్బందికి ఫ్లోరా సెట్ జాకెట్స్ అందించారు..ఈ కార్యక్రమానికి విచ్చేసిన వాసవి క్లబ్ అతిథులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమానికి తెనాలి నుండి విచ్చేసిన వాసవి క్లబ్ అడిషనల్ వైస్ ప్రెసిడెంట్ మాల్దీపులు వెంకటసుబ్బయ్య, ఆర్సి గంప సురేందర్, జెడ్ సి అయిత రమా, గెస్ట్ ఆఫ్ హానర్ గా ఎల్లంకి లచ్చయ్య, గందే ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మున్సిపల్ చైర్మన్ గందె రాధికా- శ్రీనివాస్ హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నంగునూరు శైలజ, సెక్రెటరీ గోలి హిమ బిందు, ట్రెజరర్ శివనాధుని స్వప్న, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికులకు సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలి

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు**

**గోదావరిఖని , జూన్ 16 (ప్రజాజ్యోతి)**




సింగరేణి కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని జేబీసీసీఐ సభ్యులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని చౌరస్తా శ్రామికభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత రెండు సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని,సింగరేణి ఏడోదఫా జరిగిన ఎన్నికల సందర్భంగా ఈ డిమాండును అన్ని సంఘాలు ముందుకు తీసుకవచ్చాయని, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కూడా సొంత ఇంటి పథకాన్ని తప్పకుండా అమలు చేసి తీరుతామని వాగ్దానం చేయాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తే ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అనే సామెత గా సొంత ఇంటి పథకంతో పాటు పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ సమస్య ప్రత్యేకంగా అగ్రిమెంట్ చేయకుండానేపరిష్కారమయ్యే ఏర్పడుతుందన్నారు.ఈ సమస్య పరిష్కారం వల్ల కంపెనీకి గాని ప్రభుత్వానికి గాని ఎలాంటి ఆర్థిక భారం పడదని నరసింహారావు తెలిపారు.పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ అమలు చేయాలంటే ఒక్కొక్క కార్మికుడికి రూ.4వేల నుంచి రూ.6వేల వరకు ప్రతినెల పేమెంట్ చెల్లించే భారం తగ్గుతుందన్నారు. నీరు,విద్యుత్తు రిపేర్సు పై నాలుగు వేల నుంచి రూ.5వేల వరకు భారం తగ్గుతుందని ,కాలనీ విద్యుత్తు, రోడ్ల మెయింటెనెన్స్ భారం తగ్గుతుందని కంపెనీ మున్సిపాలిటీలకు కట్టుతున్న నాలా ఇతర పన్నులు భారం తగ్గుతుందని,క్వార్టర్స్ మెయింటెనెన్స్ కోసం ఉపయోగించే కార్మికులను సేఫ్టీ ఇతర అవసరాలకు వాడుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.అనేక రకాల ప్రయోజనాలు ఉన్న ఈ స్కీమును అమలు చేయటం కోసం రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ముందుకు రావాలని కోరారు. ఈ స్కీము అమలు కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాటానికి ముందుకు రావాలని నరసింహారావు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బ్రాంచి అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, తోట నరహరి రావు, జేల్లా గజేంద్ర, దాసరి సురేష్, కోలేటి నరేష్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల అభ్యున్నతికి నూతన కార్యవర్గం కృషి చేయాలి

**- మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షునిగా ముత్యాల శంకర్**

**- నియామక పత్రాలు అందించిన జిల్లా అధ్యక్షుడు ఓడ్నాల రాజశేఖర్**

**మల్లాపూర్ జూన్16,ప్రజాజ్యోతి:**



మల్లాపూర్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన ముత్యాల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం మల్లాపూర్ మండల మున్నూరు కాపు నూతన కమిటీని నియమించుకున్నారు.ఈ మేరకు ప్రధాన కార్యదర్శులుగా గజ్జి శ్రీనివాస్,సరికెల మహిపాల్,ఉపాధ్యక్షుడిగా నీరటి రాజేందర్,కోశాధికారిగా ఇప్ప గంగారెడ్డి, కార్యదర్శి సూది దేవేందర్, సహాయ కార్యదర్శిగా కోక్కు తిరుపతి,ఆకుల సతీష్, సలహాదారులుగా కొప్పుల లక్ష్మీ నర్సయ్య, ముత్యాల రమేష్ ఓబులాపూర్, విద్యా కమిటీ మండల కన్వీనర్ గా బొక్కల నాగరాజు, వైద్య కమిటీ మండల కన్వీనర్ కనుక సంజీవ్, స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ ముత్యాల రమేష్ లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మున్నూరు కాపు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఓడ్నాల రాజశేఖర్ హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి మాట్లాడారు. గ్రామాలలో మున్నూరు కాపు బలోపేతానికి నూతన కార్యవర్గం పాటుపడాలని అన్నారు.నిరుపేదలైన విద్యార్థులకు నూతన కార్యవర్గం ఆదుకోవాలని అన్నారు. రాజకీయాలలో మున్నూరు కాపులు వారి ఐక్యత గా ఉండి కాపుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.అనంతరం మల్లాపూర్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ముత్యాల శంకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపుల అభివృద్ధికి ఎల్లప్పుడు పాటు పడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో లైశెట్టి వెంకన్న,బండారి విజయ్,అయ్యోరి సుధాకర్, సమిండ్ల చిరంజీవి, మాజీ మండల అధ్యక్షుడు మార్గం నరేష్, మల్లాపూర్ మండల మున్నూరు కాపు సభ్యులు ముత్యాల చంద్రశేఖర్, తోట నారాయణ, పుప్పాల మహేష్, లైసెటట్టి శంకర్, ముత్యాల శ్రీనివాస్, తోట మోహన్, పలికొండ నారాయణ, బొక్కల నాగరాజు, కనుక మోహన్, కాసారం భూమారెడ్డి, కోట రమేష్, కుల బంధావులు తదితరులు పాల్గొన్నారు.

# పొల్నేని రవీందర్ రావు వర్ధంతికి నివాళులు అర్పించిన నాయకులు

**జమ్మికుంట, జూన్16( ప్రజాజ్యోతి) :**

భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ మాజీ అధ్యక్షుడు కీ. శే. షహీద్ పొల్నేని రవీందర్ రావు 27వ వర్ధంతిని జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్ లో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు లు మాట్లాడుతూ రవీందర్ రావు చిన్నప్పటినుండి సంఘ పరివార్ క్షేత్రాలలో పనిచేస్తూ జమ్మికుంట మండలం పూర్తి సమయం కేటాయించిన కార్యకర్తగా పనిచేస్తూ, మండల అధ్యక్షుడిగా బిజెపి పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తూ నక్సలైట్లు చేతిలో ప్రాణాలు విడిచిన మహనీయుడని వారి సేవలను ఉద్దేశించి కొనియాడారు.. ఈ కార్యక్రమంలో అప్పం మధు యాదవ్,టంగుటూరి రాజ్ కుమార్, కైలాసకోటి గణేష్, అప్పల రవీందర్, యమసాని సమ్మయ్య , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు

- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సంపూర్ణ అండదండలు
- బాధిత కుటుంబానికి రైస్ మిల్ ద్వారా ఐదున్నర లక్షలు, - రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరో రెండున్నర లక్షల నష్ట పరిహారం
- చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ లో ఉద్యోగం కల్పన - మంత్రులు శ్రీధర్ బాబు, దనసరి అనసూయ సీతక్క

**సుల్తానాబాద్ జూన్ 16 (ప్రజాజ్యోతి)**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్ లో జరిగినసంఘటన అమానుషమని, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో మమత ఇండస్ట్రీస్ వద్ద ఇటీవల 6 ఏళ్ళ పసిపాపపై జరిగిన సంఘటన ప్రదేశాన్ని మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, దనసరి అనసూయ (సీతక్క) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, చింతకుంట విజయ రమణారావులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుల్తానాబాద్ లో పాత్రికేయ సమావేశంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, పసిపాప తల్లిదండ్రులు నిద్రపోయే సమయంలో రైస్ మిల్లులో పని చేసే బీహార్ కు చెందిన వ్యక్తి తల్లిదండ్రుల దగ్గర నుంచి పాపను ఎత్తుకు వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ మరింత భద్రత కల్పన, నిఘా పెంపు, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి దురలవాట్లకు గురైన వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేరం చేసిన వ్యక్తులకు సరైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకుంటు న్నామని, భవిష్యత్తులో పోలీసు కార్యక్రమాలు పటిష్టం చేస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం రైస్ మిల్ లో పనిచేస్తున్న దంపతుల 6 సంవత్సరాల బాలికను బీహార్ కు చెందిన నిందితుడు అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని అన్నారు. బాలిక అదృశ్యంపై సమాచారం అందిన వెంటనే నిమిషాలలో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి తనిఖీలు చేసి సంఘటన స్థలంలో విచారించి నిందితుడిని పట్టుకున్నారని, అప్పటికే ఆ బాలిక చనిపోయిందని అన్నారు. మానవ ప్రపంచం క్షమించరాని నేరాన్ని నిందితుడు చేశాడని, పూర్తి స్థాయి వివరాలు తెలుసుకునేందుకు మంత్రి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి రావడం జరిగిందని, ఆ చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించామని అన్నారు. చిన్నారి బాలికను ఆ కిరాతకుడు దారుణంగా హత్య చేయడమనేది ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరిత గతిన శిక్ష పడే విధంగా ఆధారాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. పోలీసులకు సమాచారం అంది బాలిక ఆచూకీ తెలుసుకునే లోపే నిందితుడు ఆ బాలికను హత్య చేయడం, ఒక గంట వ్యవధిలో ఇది జరగడం దురదృష్టకరమని నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అనంతరం పెద్దపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ఈ సంఘటనపై మంత్రుల బృందం ఎంపీ., ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్



కమిషనర్ ఎం.శ్రీనివాస్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,లి డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నా రని గమనించామని అన్నారు. డ్రగ్స్, గంజాయిని ఉక్కు పాదంతో అణిచి వేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, వ్యక్తి యొక్క ఆరోగ్యంతో పాటు సమాజానికి సైతం డ్రగ్స్, గంజాయి నష్టం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నిందితులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన శిక్ష పడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని, నిందితుడికి త్వరగా శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగు విధమైన జాగ్రత్త చర్యలు పోలీస్ కమీషనర్ చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఇంటిలో పనిచేసే డొమెస్టిక్ హెల్పర్, ప్రతి పరిశ్రమలో పనిచేసే వర్కర్ల బ్యాక్ గ్రౌండ్ చెక్ చేసిన తర్వాతే వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఇది ప్రత్యేకంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల వినియోగంపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతుందని మంత్రి తెలిపారు. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేరని, ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ తో చర్చించి ఉద్యోగం కల్పించనున్నట్లు, వారికి సొంత ఇంటి మంజూరు, ఆ తల్లిదండ్రుల వద్ద ఉన్న మరో పాప చదువు బాధ్యతలను సైతం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ లో జరిగిన చిన్నారి సంఘటన పట్ల యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతికి గురైందని, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత రైస్ మిల్ నుంచి ఐదున్నర లక్షల రూపాయల పరిహారం, అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిని కలిసి చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తరపున మరో రెండున్నర లక్షల పరిహారం అందించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 200 పైగా రైస్ మిల్లులు ఉంటాయని, చాలా కాలంగా సీజన్ సమయంలో ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్ నుంచి కార్మికులు ధాన్యం కొనుగోలు సమయాల్లో వచ్చి పని చేస్తారని, ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగ లేదని, దీని పట్ల చాలా బాధపడుతున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ డిసిపి ఎం.చేతన, ఏ.సి.పి.లు గజ్జి క్రిష్ణ, రమేష్, సి.ఐ.క్రిష్ణ ఎస్సై శ్రావణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**మల్లాపూర్ జూన్ 16, ప్రజాజ్యోతి:**

కిడ్నీ సమస్యతో బాధపడుతూ, చికిత్స చేయించుకున్నప్పటికీ ఆరోగ్యం కుదుటపడక మనస్థాపానికి లోనై గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మొగిలిపేట లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన గంధం లింగన్న(50) గత 15 సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది మనస్థాపనతో గురువారం



రోజు గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మెట్పల్లి పట్టణంలోని సాయి లక్ష్మి నివాస్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తుండగా శనివారం రోజున మృతి చెందాడు. కాగా మృతుని భార్య గంధం లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్లాపూర్ ఎస్ఐ పబ్బా కిరణ్ కుమార్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 34 ఏళ్లకు కలుసుకున్న బాల్య మిత్రులు
- బాల్యంలో విడిపోయి ప్రయోజకులై కలుసుకున్నారు
- -1989-90 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- నాటి గురువులకు సత్కారాలు



**జమ్మికుంట, జూన్16( ప్రజా జ్యోతి):**

బడిగంట కొట్టింది మొదలు చిట్టి కొట్టే దాకా...పలక పట్టి, బట్టి పట్టి, పదవతరగతి పూర్తయ్యేదాకా చెడ్డి, మిడ్డి దోస్తులుగా పెరిగారు, బాల్యం నుండి యవ్వన దశ దాకా ఆ సర్కారు బడి లోనే వారి బంగారు బాల్యం నడిచింది. ఎక్కడో పుట్టి ఇక్కడే పెరిగిన బాల్య మిత్రులు 34 సంవత్సరాల క్రితం వీడ్కోలు సమావేశంలో విడిపోయారు. ఇప్పుడు ప్రయోజకులై సమాజంలో తమ సామర్థ్యాన్ని చూస్తూ పేరు ప్రఖ్యాతలు గడిస్తున్నారు. ఎట్టకేలకు తమ బాల్యమిత్రులు అంతా కలుసుకోవాలని ఆలోచనకు వచ్చి ఒకచోట చేరారు. ఎక్కడ బాల్యం గడిచిందో ఎక్కడ విడిపోయారో అక్కడే కలుసుకుందాం అనుకున్నారు. సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్నెపల్లి ఉన్నత పాఠశాలలో 1989-90 లో తాము చదివి వీడ్కోలు తీసుకున్న పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనం చేసుకుని బాల్యాన్ని గుర్తు చేసుకుని ఒక్కరోజు తమ స్నేహ బంధాన్ని తలుచుకున్నారు. నాటి గురువులను తలుచుకొని సప్రేమతో చిరు సత్కారం చేశారు. వారు నేర్పిన విద్యాబుద్ధులను గుర్తు చేసుకున్నారు. తామున్న ఉన్నత స్థితిని గురువులకు చెప్పి పాదాభివందనం చేసుకున్నారు. నాటి రిజిస్టర్ లో ఉన్న 69 మంది క్లాస్మేట్స్ కి 58 మంది ఈ ఆత్మీయ సమ్మేళనంలో మమేకమయ్యారు. నాటి గురువులు కొత్త మల్లారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, కొల్ల చిన్న రాజిరెడ్డి, కూతురు నారాయణ రెడ్డి, దామోదర్ రావు, చంద్రయ్య, అప్పటి అటెండర్ లక్ష్మి లతో పాటు 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జమ్మికుంట పట్టణ సిఐ

**భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు**

**జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి**



జమ్మికుంట, జూన్16( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లని జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి పరిశీలించారు.. జూన్ 17 నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉర్సు ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సౌకర్యం, దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు స్నానాలకు ఏర్పాట్లు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు అందిస్తామని దర్గా కమిటీ సభ్యులతో మాట్లాడారు..ఈ కార్యక్రమంలోదర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా ముతవల్లి కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షా హుస్సేన్ సభ్యులు అహ్మద్,లతీఫ్ హుస్సేన్, ఆజమ్,జలీల్,తాజ్ తదితరులు పాల్గొన్నారు..

## ఈ నెల 24 న కలెక్టరేట్ ఎదుట ధర్నా

### ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ

గోదావరిఖని , జూన్ 16 (ప్రజాజ్యోతి)



కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ .కృష్ణ తెలిపారు.ఆదివారంగోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని విస్మరించిందని దీనితో ఆ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరిం చారని ,కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని ,ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయాలని కృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ లో 3 లక్షలకు పైగా కాంట్రాక్టు వర్కర్స్,సింగరేణి, కేజీబీవి,గ్రామ పంచాయితీ,మున్సిపాలిటీ తదితర రంగాలలో ఉన్నారని,వారిని పర్మినెంట్ చేయాలని,73 రంగాల కార్మికుల కనీస వేతనాల జీవోల షెడ్యూల్ ను ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికే అమలవుతున్న వేతనాల కంటే తక్కువ ఉన్నాయని ,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఉండేవిధంగా జీవోలను గెజిట్ నోటిఫికేషన్ చేసి అమలు చేయాలని, బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇతర రాష్ట్రాలలో వీటిని వ్యతిరేకించాయని,నాలుగు లేబర్ కోడ్ లను తెలంగాణలో అమలు చేయవద్దని,రాష్ట్రంలో మూత పడిన పరిశ్రమలను పున ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.వెంకన్న, జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్,నాయకులు తిప్పని రామ్ కి,ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య,డి.బుచ్చమ్మ,కే. లింగమూర్తి,అయిత శ్రావణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -హుజురాబాద్ సి ఐ కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట,జూన్16 (ప్రజాజ్యోతి):



హుజురాబాద్ నియోజకవర్గంలోని కొందరు బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పై అసత్య ఆరోపణలు చేస్తూ, కించపరిచే విధంగా మాట్లాడుతూ పోస్టులు చేస్తున్నారని హుజురాబాద్ సి ఐ బొల్లం రమేష్ కి ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్ సొల్లు బాబు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి సోషల్ మీడియా లో నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అవినీతికి పాల్పడినట్లు అసత్యపు ప్రచారాలు చేస్తు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ గురించి ఓట్ల రాజకీయం చేస్తున్నారని సోషల్ మీడియాలో పోస్టులను వైరల్ చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తూ లిఖితపూర్వకంగా హుజురాబాద్ సి ఐ బొల్లం రమేష్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.... ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్, సొల్లు బాబు, నేరేళ్ళ మహేందర్ గౌడ్, మేకల తిరుపతి, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, మిడిదొడ్డి శ్రీనివాస్, ఏర్ర రమేష్, దుబాసి బాబు, పెరు మాండ్ల బిక్షపతి, గాలిబ్ నరేష్, ఆలేటి సుశీల, పుల్ల రాధ, ఏర్ర రవీందర్, ఆవుల సంపత్, యండి కరీమా, షీలగాని లక్ష్మీ, సమ్మెట సంపత్, గడ్డం రాఘవేంద్ర, మండ సాయి, కొమటి శ్రీనివాస్, ఉడుత ప్రణయ్, పాల్గొన్నారు.

# ఆకాశానందుతున్న కూరగాయలు, ఉల్లి ధరలు

## సామాన్యులకు పట్ట పగలు చుక్కలు

శంకరపట్నం, జూన్ 16 (ప్రజాజ్యోతి)

సహజంగా వేసవి రాగానే కూరగాయల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాలం ధరలు నామమాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం చుక్కలను తాకుతున్నాయి. ఉల్లిపాయల నుంచి కూరగాయల వరకు అన్ని ధరలు పెరగడంతో సామాన్యుల పరిస్థితి దారుణంగా తయారయింది. కూరగాయలు, ఉల్లిపాయలు కొనలేని ధరలు ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ సామాన్యులు కూరగాయలను, ఉల్లిపాయలను కొనాలంటే లబోదిబోమంటు న్నారు.ప్రస్తుతం దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో 80 రూపాయల వరకు పలుకుతున్నాయి. 15 రోజుల వ్యవధి లోనే ఉల్లిపాయలు, టమాట సహా అన్ని కూరగాయల ధరలు 60 శాతం వరకు పెరిగాయి. డిమాండ్ కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టుగా తెలుస్తుంది. అమాంతం పెరిగిపోయిన కూరగాయల ధరలు మే నెల మూడో వారంలో 20 రూపాయలు పలికిన ఉల్లిపాయల ధరలు, కిలో ప్రస్తుతం 50 రూపాయలకు చేరింది. టమాటా ధర కూడా ప్రస్తుతం కిలో 50 రూపాయలకు పైనే పలుకుతుంది. ఇక క్యారెట్, వంకాయలు, బీన్స్, బీరకాయలతో పాటు ఆకుకూరల ధరలు కూడా అమాంతం పెరిగాయి. తెలంగాణ జనాభాకు ప్రతి ఏడాది 38.54 లక్షల టన్నుల కూరగాయలు అవసరమవుతాయి.తెలంగాణాలో డిమాండ్ కు తగ్గట్టు లేని



కూరగాయల ఉత్పత్తి అయితే ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్న పరిస్థితి ఉంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి రావడం కారణంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో బాగా పెరిగిన కూరగాయల ధరలు, ఉల్లిపాయల ధరలు కూరగాయలు కొనాలంటే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.ధరాఘాతం శరా ఘాతంగా ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, కూరగాయల పైన కూడా పడుతున్న ధరాఘాతం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం కొండెక్కి కూర్చున్న కూరగాయలు, ఉల్లిపాయల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటే బాగుం టుందన్న అభిప్రాయం సామాన్యుల నుండి వ్యక్తం అవుతుంది.

# అరుంధతి రాయ్ కి ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో

గత 10 సంవత్సరాల క్రితం చేసిన వ్యాఖ్యలను బుచిగా చూపిస్తూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఉపచట్టం క్రింద ఇచ్చిన నోటీస్ లు వెంటనే ఉపసంహరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించే మేధావి వర్గాన్ని కావాలని కుట్రపూరితంగా అణిచివేయాలని బీజేపీ ఇలాంటి వేధింపులకు పాల్పడుతుందన్నారు. దేశంలో బిజెపి పాసిస్ట్ విధానాల వల్ల అభ్యుదయ బావాలు కల్గిన వ్యక్తులను నిర్భంధిస్తే దేశ అభివృద్ధికి నష్టం అన్నారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజానీకం నిరసిస్తూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అరుంధతి రాయ్ విచారణ అనుమతిని తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ వ్యవసాయ పెట్టుబడి సాయం ఎకరాకి ఇస్తానన్న 7500/-కోసం రైతులు ఎదురుచూస్తున్నారని వెంటనే రైతులు అకౌంట్లో డబ్బులు వేయాలని, అన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు, గుట్టలకు రైతుబంధు వేయొద్దన్నారు. రైతు రుణమాఫీ వెంటనే చేయాలని, బ్యాంకులు రుణాల పేరుతో రైతులకు నోటీసులు ఇస్తూ వేధింపులు చేస్తున్నారని గుర్తు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. మహిళలకు నెలకు ఇస్తానన్న 2500/- ఇవ్వాలని అన్నారు. ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనిప్రభుత్వాన్నీ కోరారు. గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అరులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ ఇంత స్థలం లేని నిరుపేదలకు 200 గజాలు స్థలం కేటాయించి, నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రెస్ మీట్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం , జిల్లా కమిటీ సభ్యులు యూ.శ్రీనివాస్, సుంకరి సంపత్ ,జి. రాజేశం,డి. నరేష్ తరితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కూడా విద్యాశాఖ మంత్రిని ఎందుకు నియమించలేదని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.కరీంనగర్ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ ఆదివారం కరీంనగర్ జిల్లా బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో ప్రభుత్వం విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖాళీగా ఉన్నటువంటి విద్యా శాఖను ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో అత్యంత కీలకమైన విద్యాశాఖ మంత్రి లేకపోవడం అత్యంత



బాధాకరమని ఈ సందర్భంగా అన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభం అయినతరుణంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ స్కూల్, కాలేజీలలో తగిన సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. విద్యా శాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నందున వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఛిగుర్ల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.